నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 21 | ఆదివారం, 21 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-











## రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలన్నీ రేవంత్ హత్యలే

రైతులు తనువు చాలించి పిల్లలను అనాథలుగా చేయొద్దు

రెండేళ్లు ఓపిక పట్టండి..వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే 5

ఆత్మహత్య బాధిత కుటుంబాలకు ₹ 25 లక్షల పరిహారం ఇవ్వాలి

సిరికొండ మండలం పొన్న గ్రామంలో రైతు కుటుంబానికి పరామర్శ

₹3 లక్షల ఆర్థికసాయం అందించిన కేటీఆర్

# పంట కొనకుంటే కాలర్ పట్టుకోండి

రైతులు ఆత్మ స్థైర్యం కోల్పోయి ప్రాణాలు తీసుకోవద్దని, పంట కొనుగోళ్లు చేయకపోతే కాంగ్రెస్ నేతలను ప్రజా ప్రతినిధులను కాలర్ పట్టి నిలదీయాలని మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన హత్యలేనని దుయ్యబట్టారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన రైతు పాండు రంగ్ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

### రైతుల ప్రాణాలు గాలిలో...

"రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నా యని కేటీఆర్ విమర్శించారు. పాండురంగ కుటుంబానికి ఉన్న రూ. లక్షన్నర రుణంలో ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదని ఆయన భార్య కన్నీరుమున్నీరుగా విలపించారని గుర్తుచేశారు.

# స్కూళ్లలో.. సోలార్!

## డిజిటల్ బోధనకు నో బ్రేక్

రాష్ట్ర వ్యాప్తంగా 9,937 పాఠశాలలకు మహర్దశ

టెండర్లను ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వం

మొత్తం 46.70 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

పాఠశాలల సెలవుల్లో సోలార్ విద్యుత్ ఇతరులకు అమ్మకం

2

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) వైపు మళ్లించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అడుగు వేసింది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదన, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధిని పర్యవేక్షించే తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ టెండర్లను ఆహ్వానించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,937 ప్రభుత్వ పాఠశాలల భవనాలపై 46.7 మెగావాట్ల మొత్తం సామర్థ్యం గల గ్రిడ్‌కనెక్టెడ్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ సిస్టమ్స్‌ను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయా పాఠశాలల విద్యుత్ వినియోగం, విద్యార్థుల సంఖ్య, లోడ్ అవసరాలను బట్టి 2 కిలోవాట్లు (kW), 5 కిలోవాట్లు (kW), 10 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్లను నిర్మించనున్నారు.





# విద్య..విధ్వంసం

- ★పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగింది అదే
- ★కానీ మేం చదువును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం
- ★అందుకే ఆ శాఖకు మంత్రిగా నేనే కొనసాగుతున్నా
- ★బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం
- ★కులవ్యవస్థ నిర్మూలన, సమానత్వం విద్యతోనే సాధ్యం
- ★విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ల పంపిణీ
- ★కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

(మిగతా 7లో..)

# ఆదాయమే ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** ప్రభుత్వం ఆదాయ వనరులు తెచ్చే రంగాలపై పూర్తిగా దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. మన వనరులే మన పెట్టుబడి అని ఆయన అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై మంత్రివర్గ ఉప సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఆదాయాన్ని పెంచుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోరి పర్యాటక సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిం చుకోవాల్సిన అవరం ఉందని అన్నారు.

(మిగతా 7లో..)

# సమస్యలను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

వడ్ల బోనస్ కొద్ది రకాలకే ఇస్తామనడం తగదు

ఓపెన్‌కాస్ట్ గనుల ప్రభావంతో దెబ్బతింటున్న ఎస్సారెస్పీ కాలువ :టీఆర్ఎస్ అధ్యక్ష?్షలు కవిత




**పెద్దపల్లి రూరల్: వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, కార్మికులు, యువత సమస్యలను విస్మరించి అవినీతి, అక్రమ వ్యాపారాలకే ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్ష?్షలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజా సమస్యలను పక్కనపెట్టి సింగరేణి ప్రాంత వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజులుగా చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, రామగుండం, మంథని ప్రాంతాల్లోని బొగ్గు గనులను సందర్శించి కార్మికులు, రైతుల సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. ?రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కల్లాల వద్దనే రైతులు ఆత్మహత్య చేసుకున్న దుస్థితి నెలకొందన్నారు. ఎన్నికల సమయంలో అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కొద్ది రకాలకే పరిమితం చేయడం తగదన్నారు. రైతు భరోసా అమలు విషయంలోనూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. యూరియా సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు.? సింగరేణిలో వేలాది డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వాటిని దశలవారీగా ప్రకటిస్తోందని అన్నారు. ?ఓపెన్‌కాస్ట్ గనుల ప్రభావంతో ఎస్సారెస్పీ కాలువ దెబ్బతిన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రామగుండం ప్రాంతంలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకుందన్నారు. ప్రజలు ప్రస్తుతం ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ రక్షణ సేన ఆ ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.



# తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్లు

7



# స్కూళ్లలో.. సోలార్!

## డిజిటల్ బోధనకు నో బ్రేక్

| | | | |
|---|---|---|---|
| రాష్ట్ర వ్యాప్తంగా 9,937 పాఠశాలలకు మహర్దశ | టెండర్లను ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వం | మొత్తం 46.70 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం | పాఠశాలల సెలవుల్లో సోలార్ విద్యుత్ ఇతరులకు అమ్మకం |

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను హరిత ఇంధనం (గ్రీన్ ఎనర్జీ) వైపు మళ్లించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అడుగు వేసింది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదన, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధిని పర్యవేక్షించే తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ టెండర్లను ఆహ్వానించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,937 ప్రభుత్వ పాఠశాలల భవనాలపై 46.7 మెగావాట్ల మొత్తం సామర్థ్యం గల గ్రిడ్‌కనెక్టెడ్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ సిస్టమ్స్‌ను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయా పాఠశాలల విద్యుత్ వినియోగం, విద్యార్థుల సంఖ్య, లోడ్ అవసరాలను బట్టి 2 కిలోవాట్లు (kW), 5 కిలోవాట్లు (kW), 10 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్లను నిర్మించనున్నారు.

**వాస్తవ తెలంగాణ**

### టాప్‌కాన్ సోలార్ మాడ్యూల్స్..

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో నాణ్యతకు, ఆధునికతకు పెద్దపీట వేస్తూ టెండర్లలో అత్యంత అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ అయిన 'టాప్ కాన్' సోలార్ మాడ్యూల్స్ వాడకాన్ని అధికారులు తప్పనిసరి చేశారు. పాత పద్ధతికి చెందిన సాంప్రదాయ ప్యానెళ్లతో పోలిస్తే ఈ టాప్‌కాన్ ప్యానెళ్లు తక్కువ ఎండ ఉన్న సమయంలోనూ, మేఘావృతమైన రోజుల్లోనూ అత్యంత సమర్థవంతంగా ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. అంతేకాకుండా, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన తర్వాత వాటి పనితీరు దెబ్బతినకుండా ఉండేందుకు, టెండర్ దక్కించుకున్న ఏజెన్సీలే ఐదు సంవత్సరాల పాటు ఉచిత సమగ్ర నిర్వహణ బాధ్యతలను చూసుకోవాలని నిబంధన విధించారు. దీనివల్ల పాఠశాలలపై ఎలాంటి అదనపు నిర్వహణ లేదా రిపేర్ల ఆర్థిక భారం పడదు.




### గ్రిడ్‌కు అనుసంధానంతో..

ఈ భారీ ప్రాజెక్ట్‌తో ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నో అదనపు ప్రయోజనాలు చేకూరనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ఫ్యాన్లు, లైట్ల వాడకం వల్ల ప్రతి నెల విద్యాశాఖపై పడుతున్న కరెంట్ బిల్లుల భారం ఈ గ్రిడ్ సోలార్ సిస్టమ్స్ వల్ల పూర్తిగా తగ్గిపోతుంది. ఇవి గ్రిడ్‌కనెక్టెడ్ సిస్టమ్స్ కావడం వల్ల, పాఠశాలలకు సెలవులు ఉండే ఆదివారాలు, పండుగలు , వేసవి సెలవుల సమయంలో ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్ నేరుగా నెట్ మీటరింగ్ పద్ధతి ద్వారా ప్రభుత్వ విద్యుత్ గ్రిడ్‌కు బదిలీ అవుతుంది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో తరచూ వచ్చే పవర్ కట్స్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే కాకుండా, విద్యార్థుల డిజిటల్ విద్యాబోధనకు నిరంతరాయంగా విద్యుత్ అందేలా చేస్తుంది. ఏటా వేల టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించడం ద్వారా తెలంగాణలోని ప్రభుత్వ విద్యాసంస్థలు పర్యావరణ పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవనున్నాయి.

## బడి బయట విద్యార్థిని పాఠశాలలో చేర్పించిన ఎంఈఓ శంకర్





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో నుండి బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం సదాశివపేట మండలంలోని బడి బయట ఉన్న క్రాంతి కృష్ణ అనే విద్యార్థిని సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ మరియు మాజీ మండల విద్యాధికారి అంజయ్య కలసి ప్రభుత్వ రవీంద్ర మాడల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదొవ తరగతిలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలో బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని సూచించారు. బడి బయట విద్యార్థులు ఎక్కడైనా ఉన్నచో తమ కార్యాలయానికి సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా సమితి నిర్వాహకులు చీల మల్లన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజామొద్దీన్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో జూన్ 20 సంగారెడ్డి పట్టణం లోని అన్ని వార్డుల ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా పరిశుభ్రతను పాటించాలని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని అన్నారు. పట్టణ అభివృద్ధిలో పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందని, ఇంటి చెత్తను రోడ్లపై, కాలువల్లో లేదా ఖాళీ స్థలాల్లో వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బండ్లు, డస్ట్‌బిన్లలో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నిర్లక్ష్యంగా పార వేయడం వల్ల దోమలు, ఈగలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఇతరులకు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి స్వచ్ఛమైన సంగారెడ్డి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా సంగారెడ్డి పట్టణంలోని అన్ని వార్డులను పరిశుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు యువజన సంఘాలుస్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుదాంఅనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముం దుకు రావాలని కూన వేణు విజ్ఞప్తి చేశారు. దీంతో సంగారెడ్డి పట్టణం పరిశుభ్రతలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముగింపు కార్యక్రమములో పాల్గొన్న అధ్యాపకులు శిక్షకులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో తార డిగ్రీ కళాశాలలోప్రభుత్వ అధునాతన సాంకేతిక ప్రపంచానికి సంసిద్ధం చేయ డానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెబుతున్నా అన్న అక్క మెంటర్‌షిప్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో భాగంగా నగరంలో తారా ప్రభుత్వ ఆటనామాలు కలశాలలో ఐ, డిజిటల్ విద్యావేత్తలు విద్యార్హతలపై విద్యావేత్తలు. నిర్వహిస్తున్న 2 రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసిందిఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఎం.ప్రవీణ మాట్లాడుతురాష్ట్ర ప్రభుత్వం అన్న అక్క మెంటర్‌షిప్ పేరుతో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ టీచిమ్ జి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, దీనిలో భాగంగా మొదటి నోడల్ అధికారులుకృత్రిమ తెలివితేటలు డిజిటల్ లెర్నింగ్పై 2 రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు తేలింది.శిక్షణ పొందిన నోడల్ అధికారులు అధ్యాపకులు ఈనెల 22 నుంచి 26 వరకు డిగ్రీ 5వ సెమిస్టర్ విద్యార్థులకుశిక్షణ ఇవ్వనున్నట్లు తెలిసింది. కళాశాల నోడల్ అధికారులు డాక్టర్ ఎస్.నాగ ప్రసాద్ సోలమన్ రాజ్ సి.ఉమా మహేశ్వర్ మాట్లాడుతున్నారు జూలైలో ఒకటో తేదీ నుంచి శిక్షణ పొందిన ఐదు సెమిస్టర్ విద్యార్థులు వివిధ పాటశాలలకు వెళ్లి పాఠశాల విద్యార్థులకు 30 గంటల పాటు పనిచేస్తున్నారు. కలశాల వైస్ ప్రిన్సిపాల్ జి.జగదీశ్వర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో భక్తి వెల్లువ

వైభవంగా మహాపడిపూజ.. రజతోత్సవాలకు ముగింపు..
పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు..
50 తులాల వెండి బహుకరించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.







**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:–** మెదక్ స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మహాపడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల జయుజయుధ్వానాలు, వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ముందుగా గణపతి, సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు చేశారు. పుష్పాలతో స్వామివారిని సుందరంగా అలంకరించి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.రంగంపేట మదనానంద పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీ స్వామి, గురుస్వామి హరిదాస్ పడి వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవానంద సరస్వతీ స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ మానవ జన్మను సార్థకం చేసుకునే విధంగా పుణ్యకార్యాలు చేయాలని సూచించారు. శరీరం తల్లిదండ్రుల ద్వారా లభించిన అమూల్యమైన వరమని, వారికంటే గొప్ప దేవుడు లేడని అన్నారు. దేవుడికి పూజలు చేసేంత భక్తితో తల్లిదండ్రులను గౌరవించాలని, వారిని నిర్లక్ష్యం చేయరాదని హితవు పలికారు. మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి మహాపడిపూజలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి ఆలయానికి 50 తులాల వెండిని బహుకరించారు.మహాపడిపూజతో రజతోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.ఈకార్యక్రమంలో ఆలయ సేవకులు వైద్యరాజు, పూజారి అశోక్, కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, ఉదయ్ కుమార్, మున్సిపల్ మార్కెట్ మాజీ చైర్మన్లు జగపతి, కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు వీర్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, కొండ శ్రీనివాస్, వెంకట్ నారాయణ, రమేశ్, ఉప్పల శ్రీనివాస్, పార్థీవనాథ్, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఏఓయు డిగ్రీ ప్రవేశాలకు ఆహ్వానం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్.




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్:–** డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బ్రౌ), హైదరాబాద్ 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన విద్యార్థులు బి.ఏ., బి.కాం., బి.ఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని,మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అభ్యాసన కేంద్రంలో సర్టిఫికెట్ల ధ్రువీకరణ పూర్తి చేసి, అడ్మిషన్ ఫీజును ఆన్‌లైన్ ద్వారా చెల్లించి ప్రవేశం పొందవచ్చని తెలిపారు.అదేవిధంగా, ప్రస్తుతం అభ్యాసన కేంద్రంలో యూజీ ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులను ఆగస్టు 7వ తేదీలోగా తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. విద్యార్థులు మరిన్ని వివరాల కోసం బ్రౌ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, లేదా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసన కేంద్రం కోఆర్డినేటర్ డా. తిరుమల రెడ్డి (7382929698) ను సంప్రదించాలని ప్రొఫెసర్ హుస్సేన్ కోరారు.

## దళితుల అసైన్డ్ భూములు లాక్కోవడమే ప్రభుత్వ లక్ష్యమా

### దళితుల అసైన్డ్ భూముల జోలికి రావద్దు,మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ,ఎమ్మార్పిఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు



**సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి //** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం, లగ్దారం గ్రామం లో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ తరఫున పొట్టోల్ల వెంకటేష్ అధ్యక్షతన అసైన్డ్ భూములు బాధితులతో మాట్లాడి అక్కడ భూముల ను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ, ఎమ్మార్పి ఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 498 స్వరే నెంబర్ లో 22 ఎకరాలు భూమి ని దళితులు 70 సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవిస్తున్నారు ఆరుతడి పంటలు వేసుకొని జీవిస్తున్నారు భూమిలేని కుటుంబాలకు ఆనాడు కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వం జీవనాధారం ఇచ్చిన భూమిని ఇప్పుడు ప్రభుత్వం ఎన్టిపి ప్లాంట్ వేయాలని అక్రమంగా లాక్కోవాలని చూడడం దళితులపైన ప్రభుత్వానికి ఉన్న దొంగ ప్రేమ మనకు కనిపిస్తున్నది, దళితుల అసైన్డ్ భూములె లక్ష్యంగా జిల్లాలో భూములు లాక్కోవడం పారిశ్రామికవేత్తలు కట్టబెట్టడం దళితులకు భూమి లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందా అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు లగ్దారం దళితుల అసైన్డ్ భూముల జోలికి రావద్దని ఎమ్మార్పీఎస్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రభుత్వం భూములు లాక్కొని దళితులను ఇంకా పేదరికంలోకి నెట్టి వేయాలని చూస్తుంద అనే అనుమానం కలుగుతుంది,ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు దళితులకు న్యాయం చేయాలని వారిని మానసిక వేదనకు గురి చేయొద్దని పట్టా పాస్ బుక్ లు ఇచ్చి వారికి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం,ఈ కార్యక్రమంలో పొట్టోళ్ల వెంకటేష్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి,మల్లేష్,జీవన్ రైతులు మహిళలు పాల్గొన్నారు.

# సమస్యలుంటే నేరుగా చెప్పండి.. అండగా ఉంటాం

**యూనిఫామ్ గౌరవం పెంచేలా విధులు నిర్వహించాలి.**
**అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్..**







**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్ :-** పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఎదురైనా సంకోచించకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని మెదక్ అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సూచించారు.యూనిఫామ్‌కు గౌరవం తీసుకొచ్చేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడంతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వారాంత పరేడ్‌కు హాజరైన ఆయన గౌరవ వందనం స్వీకరించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు.పోలీసు శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని,అధికారులు ఇచ్చే ఆదేశాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని అన్నారు. పరేడ్ ద్వారా సమయపాలన, క్రమశిక్షణ, ఐక్యతతో పాటు శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు. యూనిఫామ్ కేవలం దుస్తులు మాత్రమే కాదని, అది పోలీసు శాఖ గౌరవానికి ప్రతీక అని తెలిపారు. ప్రతి పోలీసు ఉద్యోగి యూనిఫామ్‌కు మరింత గౌరవం తీసుకొచ్చేలా విధులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మహిపాల్ మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు శాలరీ ప్యాకేజీ సౌకర్యం ఉన్న బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలని సూచించారు. హోంగార్డులు కూడా హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకుల శాలరీ ప్యాకేజీల్లో చేరాలని కోరారు. ఆన్‌లైన్ బెట్టింగ్,జూదం వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని హెచ్చరించారు,వాటి వల్ల ఆర్థిక నష్టాలతో పాటు మానసిక ఒత్తిడి పెరిగి తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందన్నారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ (యూజీ)-2026

# పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**ఎన్‌టిఏ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి**



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:-** నీట్ (యూజీ)-2026 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటన ద్వారా సూచించారు.ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు, ఆధార్ లేదా ఇతర ఫోటో గుర్తింపు కార్డుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఒక పోస్ట్‌కార్డు సైజు ఫొటో తీసుకురావాలని పేర్కొన్నారు. పారదర్శక నీటి సీసా మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. పరీక్షా కేంద్రానికి మధ్యాహ్నం 1.30 గంటలలోపు చేరుకోవాలని, ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలని సూచించారు. ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్‌పాయింట్ పెన్ మాత్రమే వినియోగించాలని చెప్పారు.మొబైల్ ఫోన్లు, గడియారాలు, బెల్టులు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పెన్సిళ్లు, రబ్బర్లు, షార్ప్‌నర్లు, కరెక్షన్ ఫ్లూయిడ్ తదితర నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రానికి తీసుకురావద్దని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అభ్యర్థిత్వం రద్దు చేయడంతో పాటు భవిష్యత్ పరీక్షలకు కూడా అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉంటుందని తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే తెలుసుకొని సమయానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష నిర్వహణకు తల్లిదండ్రులు, అభ్యర్థులు సహకరించాలని కోరారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**మహా పడి పూజలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.**
**అయ్యప్ప స్వామివారికి 50 తులాల వెండి సమర్పణ.**







**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.మెదక్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో రజతోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన మహా పడి పూజ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మాధవ నంద స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..మెదక్ అయ్యప్ప స్వామి దేవాలయంలో రజతోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు కేంద్రాలుగా నిలుస్తూ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ రజతోత్సవాల విజయవంతానికి కృషి చేస్తున్న అయ్యప్ప భక్త సేవా సమాజం సభ్యులను,భక్తులను అభినందించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారికి 50 తులాల వెండిని సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు వైద్య రాజు పంతులు పద్మ దేవేందర్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి,కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ లు బట్టి ఉదయ్ కుమార్, మాయ. గంగామణి,నాయకులు లింగా రెడ్డి,మాయ మల్లేశం,కిష్టయ్య, సాయి, మోహన్ నాయక్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత అభివృద్ధే మోదీ ప్రభుత్వ లక్ష్యం






**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:-** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో 'నమో జెన్‌జెడ్ కాన్‌క్లేవ్' పేరుతో యువ సమ్మేళనం నిర్వహించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 12 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, యువత సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, స్కిల్ ఇండియా మిషన్, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, మై భారత్, పీఎం ఇంటర్న్‌షిప్ పథకం, నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్, నేషనల్ కెరీర్ సర్వీస్ తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతలో ఆవిష్కరణలకు, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, వారి ప్రతిభను దేశాభివృద్ధికి వినియోగించుకోవడమే మోదీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అరవింద్ గౌడ్, కంచం సాయి, పోతరాజు అనిల్‌తో పాటు యువమోర్చా జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి**
**బిఆర్ఎస్వి మెదక్ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్ :-** మెదక్ పట్టణం,మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్వి మెదక్ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్,మెదక్ పట్టణ బిఆర్ఎస్వి నాయకులు కసాపురం కిరణ్ ఆరోపించారు. ఈ మేరకు మెదక్ మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజులు పెంచి విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తరగతి గదులు తదితర సౌకర్యాలను మెరుగుపర్చాలని కోరారు.సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు సాయి, మహీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు
# వసూలు యజమానపై చర్యలు తీసుకోవాలి





తేది: 20-06-2026

సంగారెడ్డి మండల ఎడ్యుకేషన్ అధికారి గారికి.

విషయం: మండలంలో ఉన్న అన్ని ప్రవేట పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ మరియు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు.

మేము భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులం. మన మండల కేంద్రం లోని ప్రవేట్ పాఠశాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి.వాటిని వెంటనే నియంత్రించాలి. పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రవేట్ స్కూల్లో చదివించాలి అనే ఆశ ఉంటుంది. కాని ప్రవేట్ స్కూల్ యజమానాలు ఫీజు లను విచ్చలవిడిగా పెంచి, విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తునారు. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత మీపైన ఉంటుంది. మీరు తగిన చర్యలు తీసుకోక పోతే మా పోరాటం ఉధృతం చేస్తాం. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాటినికూడా వెంటనే పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరించాలి. లేని పక్షంలో మా పోరాటాన్ని ఉధృతం చేస్తాం.

ఇట్లు:
రాజేందర్ నాయక్
BRSV District Co- Coordinator
Cell: 9966627098

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నియంత్రణ మరియు ప్రభుత్వ పాఠశాలలో మరుగైన మౌలిక వసతులను ఏర్పాటు చెయ్యాలని బి ఆర్ ఎస్ వి నాయకులు అఖిల్ రాజు విజయ్ అనిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పంట కొనకుంటే కాలర్ పట్టుకోండి

## రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలన్నీ రేవంత్ హత్యలే

రైతులు ఆత్మస్థైర్యం కోల్పోయి ప్రాణాలు తీసుకోవద్దని, పంట కొనుగోళ్లు చేయకపోతే కాంగ్రెస్ నేతలను ప్రజా ప్రతినిధులను కాలర్ పట్టి నిలదీయాలని మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన హత్యలేనని దుయ్యబట్టారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన రైతు పాండురంగ్ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను అక్కున చేర్చుకొని ఓదార్చారు. కెటి రామారావు మాట్లాడుతూ రెండేళ్లు రైతన్నలు ధైర్యంగా ఉండండి.. మళ్లీ కేసీఆర్ వస్తాడు ..ఒక్కొక్క రైతన్నను కళ్లల్లో పెట్టుకుని చూసుకుంటాడనీ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కిందని, రైతుల బతుకులు ఆగమాగం అయ్యాయని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల తర్వాత తప్పకుండా కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని, మీకు అండగా ఉంటామనీ రైతులకు పిలుపునిచ్చారు. అప్పటిదాకా కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూనే పోరాడాలని సూచించారు.

**వాస్తవ తెలంగాణ**

- రైతులు తనువు చాలించి పిల్లలను అనాథలుగా చేయెుద్దు
- రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే
- ఆత్మహత్య బాధిత కుటుంబాలకు ₹ 25 లక్షల పరిహారం ఇవ్వాలి
- సిరికొండ మండలం పొన్న గ్రామంలో రైతు కుటుంబానికి పరామర్శ..
- ₹3 లక్షల ఆర్థికసాయం అందించిన కేటీఆర్



### పాండురంగ కుటుంబానికి మూడు లక్షల సాయం

ఆత్మహత్య చేసుకున్న పాండురంగ కుటుంబానికి కేటీఆర్ పార్టీ తరపున మూడు లక్షలు అందించారు.పంట కొనుగోళ్లలో విఫలమైనందుకు ప్రభుత్వం వెంటనే రైతు కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనాథగా మారిన పాండురంగ పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కేటీఆర్ సూచించారు. పాండురంగ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.3,720 స్తుందని ఆశించినెలరోజులపాటుమార్కెట్ యార్డ్‌లోనే జొన్నల కుప్ప వద్ద ఆయన పడిగాపులు కాశాని, కానీ ఆఖరికి క్వింటాల్ కు రూ. 50 లంచం అడిగే దుస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయి ఆఖరికి తన పంట కుప్పపైనే పాండురంగ విషం తాగి చనిపోవడం రైతుల దినస్థితికి అద్దం పడుతుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లు రూ. 500 బోనస్ ఇవ్వకపోగా, ప్రైవేటు మార్కెట్లో దళారులకు రూ. 2,000 కే అమ్ముకునే దయనీయ పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు.

### పంట అమ్ముకోలేక.. రైతుల ప్రాణాలు గాలిలో...

రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. పాండురంగ కుటుంబానికి ఉన్న రూ. లక్షన్నర రుణంలో ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదని ఆయన భార్య కన్నీరుమున్నీరుగా విలపించారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మూడు సార్లు రైతుబంధును ఎగ్గొట్టిందని, కనీసం రైతు బీమా ప్రీమియం కూడా కట్టకపోవడం వల్ల రాష్ట్రంలో దాదాపు 7 వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాండురంగ బాధిత కుటుంబానికి అండగా నిలబడాలన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ తరపున రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేశామని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే చదువుకుంటున్న ఆయన ముగ్గురు పిల్లల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని, వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్పష్టం చేశారు. రైతులెవరూ ఆత్మ హత్యలు చేసుకుని తమ కుటుంబాలను అనాథలను చేయవద్దని, ధైర్యంగా పోరాడాలని కేటీఆర్ రాష్ట్ర రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం పంటలు కొనకపోతే నాయకుల కాళ్లు పట్టుకోవద్దని, వాళ్ళ కాలర్ పట్టుకుని నిలదీయాలని, రోడ్డెక్కకుండా కాంగ్రెస్ నాయకుల ఇళ్ల ముందు కూర్చొని తమ హక్కుల కోసం ప్రశ్నించాలని సూచించారు. రైతులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రెండేళ్లలో మళ్ళీ కేసీఆర్ అధికారంలో వస్తారని ఆయన భరోసా ఇచ్చారు. వ్యవసాయ వ్యతిరేక విధానాలతో రైతుల ఉసురు తీసుకుంటున్న ఈ మరణాలు ఆత్మహత్యలు కావని, ఇవి ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన హత్యలేనని కేటీఆర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పార్టీ నాయకులు జాన్సన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నేరడిగొండ టోల్ ప్లాజా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు కేటీఆర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత నేరడిగొండలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నా

# విద్య..విధ్వంసం

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ బడుల మూసివేత కొనసాగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ సర్కారు విద్యాశాఖను విధ్వంసం చేసిందని, ఆ పదేండ్ల అరాచకత్వంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యకు ప్రాధాన్యమిస్తుందనీ, అందుకే ముఖ్యమంత్రిగా తన వద్దే ఆ శాఖను పెట్టుకున్నానని తెలిపారు. ఆ శాఖకు బడ్జెట్ లో 8.5 శాతం నిధులు కేటాయించి, రూ.26,600 కోట్లను విద్య కోసం వెచ్చిస్తున్నామని తెలిపారు. తరగతి గదుల్లో దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని నమ్మి తాము ముందుకు వెళుతున్నామని చెప్పారు. కుల వ్యవస్థ నిర్మూలనతోనే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. కులాల పేరుతో గురుకులాలకు భిన్నంగా అందరికి సమాన విద్యనందించే దిశగా తమ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తీసుకొస్తోందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి అవి అందుబాటులోకి వస్తాయన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్ స్టేడియంలో విద్యాశాఖ, వివిధ సంక్షేమ శాఖల సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన సందర్శించారు. రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాతో కలిసి గురుకుల, వసతి గృహ, పాఠశాల విద్యార్థులకు ఏడు వస్తువులతో కూడిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ పంపిణీని ఆయన ప్రారంభించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా గవర్నర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భాషా ప్రయుక్త రాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసం ఏర్పడలేదనీ, విద్యార్థుల కలలు సాకారం చేసుకునేందుకు ఆత్మ బలిదానాలు, త్యాగాలతో ఆవిర్భవించిందని గుర్తుచేశారు. విద్యాశాఖను ప్రక్షాళన చేసే క్రమంలో రాష్ట్రానికి ప్రత్యేకంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొస్తున్నామన్నారు. విద్యా కమిషన్ ను ఏర్పాటు చేశామనీ, ఆ కమిషన్ సిఫారసులు అందజేసిందని తెలిపారు. విద్యకు వెచ్చించే వ్యయాన్ని ఖర్చుగా కాకుండా భావి తరాలకు పెట్టుబడిగా తాము భావిస్తున్నట్టు చెప్పారు. ఆరుట్లలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో 'నో అడ్మిషన్' బోర్డును పెట్టారనీ, 1,814 అడ్మిషన్లు ఇచ్చిన తర్వాత కూడా ఇంకా 1,500 దరఖాస్తులు అదనంగా వచ్చాయని చెప్పారు. ఎవరూ ఊహించని విధంగా ప్రభుత్వ బడిలో నో అడ్మిషన్ బోర్డు వచ్చిందనీ, అయినా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేడంటూ బుద్ధిలేని విమర్శలు చేస్తున్నారని సీఎం తప్పుపట్టారు. పదేళ్లలో గత బీఆర్ఎస్ సర్కార్ గురుకుల విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచలేదని విమర్శించారు.తమ ప్రభుత్వం డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు వేసినట్టుగానే వాటిని కూడా చెల్లించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రీ ప్రైమైరీ విధానం తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాబోయే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) రాకతో కోట్లాదిమంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారనీ, అందుకే బ్లూ కాలర్ జాబ్స్ వైపు దృష్టి సారించామన్నారు. యువతకు ఇంగ్లీష్ తో పాటు జర్మనీ, జపాన్ తదితర భాషలను నేర్పించి విదేశీ ఉద్యోగ అవకాశాలు అందుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లోకి ఎదగాలనీ, దేశాన్ని నడిపించే శక్తిగా మారాలని ఆకాంక్షించారు. ఒక్క అంబేద్కర్ ఎంతో ప్రభావితం చేశారనీ, ఆయన స్ఫూర్తితో వందలాది మంది అంబేద్కర్ లు తయారు కావాలని పిలుపునిచ్చారు. తలరాతను మార్చే శక్తి చదువుకే ఉందనీ, దానికోసం ఏం కావాలన్నా ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా, స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామనీ, భవిష్యత్తులో విద్యార్థులకు రవాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని సీఎం ప్రకటించారు.

**మత్తు వద్దు... జీవితమే ముద్దు : గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా**

'మత్తు వద్దు..జీవితమే ముద్దు'అనేనినాదంతో ముందుకెళ్లాలని రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మంచి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలబడాలన్నారు. ప్రభుత్వం తీసుకునే మంచి నిర్ణయాలను స్వాగతిస్తానే మద్దతుగా నిలుస్తానని,అదే సమయంలో లోపాలను, తప్పులను ఎత్తిచూపుతూ సరైన సూచనలు చేస్తానని గవర్నర్ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడారు. మంత్రులు డి.శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, కె.కేశవరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కాలేజీ విద్యా కమిషనర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయమే ప్రభుత్వ లక్ష్యం

పర్యాటక కేంద్రాల్లోని ప్రభుత్వ భూములు, స్థలాలను సమర్థవంతంగా వినియోగించి ఖజానాకు ఆదాయాన్ని తేవాలని సూచించారు. గోవా, కేరళ వంటి రాష్ట్రాలు పర్యాటకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటు న్నాయని చెప్పారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజలకు ఉపాధిని కల్పించడమే కాకుండా జీడీపీ పెరుగుదలకు టూరిజం ఉపయోగపడుతోందని వివరించారు. తెలంగాణలోనూ టూరిజాన్ని అలాగే అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం రంగాల్లో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. వారాంతాల్లో హెలికాప్టర్ టూరిజాన్ని పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్లో పర్యటకాన్ని అభివృద్ధి చేసే ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో టూరిజం ఆస్తులు పూర్తి స్థాయిలో వినియోగంలో లేవన్నారు. వాటిని పీపీపీ మోడల్లో అభివృద్ధి చేసి సంపద సృష్టించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆదాయ సమీకరణలో పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటకం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. పీపీపీ ఆధారిత సమగ్ర పర్యాటక అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి క్యాబినెట్ ముందుంచాలని ఆదేశించారు.లోయర్ మానేరు, అప్పర్ మానేరు, మేడిగడ్డ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష చేసింది. చట్టపరమైన నిబంధనలు పాటించే క్రషర్లకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించింది. నది ఇసుకతో పోలిస్తే రోబో శాండ్ తక్కువ ధరకు లభిస్తోందని గుర్తించింది. ఇరుగు పొరుగు రాష్ట్రాలకు ఇసుకను ఎగుమతి చేయడంపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధికారులు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా శ్లాబ్ అధారిత భూముల విలువ సవరణ వల్ల మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వివరించారు. రవాణాశాఖకు సంబంధించి ఆదాయం రావడానికి వసూళ్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష? చేసింది. అందులో భాగంగా బీహెచ్ సిరీస్ రిజిస్ట్రేషన్ల విషయంలో పన్నులపై రాష్ట్ర అధికారాన్ని సమర్థిస్తూ కేరళకు అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చినట్టు గుర్తించింది. భారత్ సిరీస్ రిజిస్ట్రేషన్లపై చట్టపరమైన, విధానపరంగా తీసుకోవల్సిన అంశాలపై చర్చించింది. బీహెచ్ సిరీస్ పన్నుల అంశంపై చర్చించేందుకు దక్షిణాది రాష్ట్రాల రవాణా మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ కార్యక్రమాల ద్వారా ఆదాయ సమీకరణను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్అథారిటీ కమిషనర్ శశాంక, తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మెన్, ఎండీ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రెటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్లు



**కందుకూరు: వాస్తవ తెలంగాణ** ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల్లో భాగంగా తెలంగాణకు మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రతిపాదించినట్టు, వాటికి ఐదు లక్షల కోట్లకుపైగా ఖర్చు అవుతుందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లేమూరు, బేగంపేట, తిమ్మాపురం గ్రామాలకుగాను రూ.87 కోట్ల సీఆర్ఎఫ్ ఫండ్స్‌తో శుక్రవారం రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తిమ్మాపూర్ గ్రామానికి వివిధ ప్రాంతాలతో మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారు రూ.100 కోట్ల రహదారి నిర్మాణ పనులు మంజూరు చేసినట్టు తెలిపారు. కొంగర, రావిరాల, శ్రీశైలం రోడ్డు, రాచులూరు, అగర్ మియగూడ జబార్‌గూడ, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడెం, చర్లపటేల్‌గూడెం, ఇబ్రహీంపట్నం రోడ్డు, గుమ్మడవెల్లి, మీర్‌ఖాన్‌పేట, కుర్మిద్ద తదితర ప్రాంతాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా మాదాపూర్, బేగంపేట్ ప్రాంతాలతో కూడా కనెక్టివిటీ పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు**

హైదరాబాద్--పూణే, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--చెన్నయ్ మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ల ఏర్పాటుకు ప్రాథమిక అంచనా వ్యయం సుమారు రూ.5 లక్షల కోట్లు కాగా, భూసేకరణ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇది రూ.10 లక్షల కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్లకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయని, సర్వే డీపీఆర్ పూర్తైన వెంటనే టెండర్ల ప్రక్రియ చేపట్టి పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల మరో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా కూడా ఆలోచనలు జరుగుతున్నాయని, ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల వరకు అయ్యే అవకాశం ఉందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కృషితో ఈ ప్రాంతానికి కేంద్ర నిధుల ద్వారా రూ.100 కోట్ల రహదారి పనులు మంజూరైనట్టు తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందకపోవడం వల్ల కొన్ని రహదారి పనులు ఆలస్యమైన విషయం వాస్తవమేనని అంగీకరించిన మంత్రి, ఇకపై అలాంటి పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా లో నన్ స్పాన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం..






**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కాప్రా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం నన్స్పాన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వర్షానికి నీరు చేరే రహదారిలో పాదచారులకు మరియు వాహనదారులకు ఇబ్బంది కలిగే స్థలాలను గుర్తించి కాప్ర సర్కిల్ హైడ్రా సిబ్బంది డీ సిల్ టేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గణేష్ మార్బుల్స్ హై టెన్షన్ రోడ్ ఈశ్వర్ పురి కాలనీ మరియు కుషాయిగూడ మెయిన్ రోడ్డు టాటా మోటార్స్ ముందు, జరుగుతున్న డీసిల్టింగ్ వర్క్ ను డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర సాగర్,డి. శనివారం మాంసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వర్షానికి మీరు చేరి రహదారిలో పాదచారులకు మరియు వాహనదారులకు ఇబ్బంది కలిగే గుర్తించిన స్థలాలలో కాప్ర సర్కిల్ హైడ్రా సిబ్బంది డీసెల్ టేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గణేష్ మార్బుల్స్ హై టెన్షన్ రోడ్ ఈశ్వర్ పురి కాలనీ కుషాయిగూడ మెయిన్ రోడ్డు టాటా మోటార్స్ ముందు, జరుగుతున్న డీజిల్టింగ్ వర్క్ ను డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర సాగర్ డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ పాల్గొన్నారుఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ పాల్గొన్నారు.

# పండిన ప్రతి గింజ కొనాల్సిందే

## కేంద్రంతో కొట్లాడే శక్తి సీఎం రేవంత్‌రెడ్డికి లేదా? రైతుల కోసం మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధం. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి







**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** నిర్దేశించిన కోటా మేరకే ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతు వ్యతిరేక చర్య అని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. మెదక్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆరోపించారు. సమైక్యాంధ్ర పాలనలో రైతులు ఎదుర్కొన్న కష్టాలే నేడు తెలంగాణలో కనిపిస్తున్నాయని అన్నారు. రైతుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో మాత్రం చేతులెత్తేస్తోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం చెప్పిన కోటాకే పరిమితమవుతామని చెప్పడం దురదృష్టకరమన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.సన్న వడ్లకు బోనస్ విషయంలోనూ ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టించిందని పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. 40 రకాల సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించి, తర్వాత కేవలం ఏడు రకాలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.యూరియా సరఫరాలో ప్రవేశపెట్టిన యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సాంకేతిక సమస్యలు, అందుబాటు లోపాలతో రైతులు ఎరువుల కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే యాప్ విధానాన్ని రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న పద్ధతిలోనే యూరియాను రైతులకు అందించాలని కోరారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ రాజీపడబోదని స్పష్టం చేసిన ఆమె, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి రైతులు పండించిన వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు జరిగేంత వరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రైతుల హక్కుల పరిరక్షణ కోసం మరో ఉద్యమాన్ని చేపట్టేందుకు పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రైతుల ఆత్మగౌరవం, వారి ఆర్థిక భద్రత కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి.కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి.ఉదయ్ కుమార్,జుబెర్ అహ్మద్, నాయకులు కృష్ణ గౌడ్,లింగారెడ్డి, కిష్టయ్య,భీమరి.కిషోర్,పట్లోరి. రాజు,మోహన్ నాయక్,సాయి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## జన్ సంపార్క్ అభియాన్ ప్రధాన నరేంద్ర మోడీ 12 ఏళ్లు సూపర్ పరిపాలననుకార్యక్రమంలో దేశ్ పాండే



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 12 ఏళ్ల సుపరిపాలనను పురస్కరించుకొని జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగాఈ రోజు సంగారెడ్డి పట్టణంలో ప్రముఖ డాక్టర్లు శ్రీ విఠల్ డాక్టర్. మహేష్ గార్లను కలిసి పరస్పర చర్చా సమావేశంలో పాల్గొన్నబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే ఈ కార్యక్రమంలో పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీడాచిన్న మైల్ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఓదెల మాణిక్యరావు వాసు విజయ్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.





## నాగారం చండీశ్వర్ నాగర్, శ్రీరామ్ నగర్ కాలనీ లో సమస్యల పరిష్కారానికి వినతి పత్రం..

### పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం కాంగ్రెస్ నేతలు..




**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరామనగర్ కాలనీ మరియు చండీశ్వర నగర్ కాలనీలలో ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగహరి బాబు, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ పరిగే మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డ్ సభ్యులు చిరశేఖర్, చండీశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , ఆశిష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాలనీ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్ రావ్ నాగర్ సెయింట్ థెరిస్సా స్కూల్‌లో ముక్కోణపు సంబరాలు - అంబరాన్నంటాయి

**ఒకే వేదికపై పర్యావరణ, యోగా, సంగీత దినోత్సవాల త్రివేణి సంగమం**
**విద్యార్థుల సామూహిక ఆసనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అమోఘం**
**ముఖ్య అతిథిగా కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకన్న**
**పచ్చదనం, ఆరోగ్యం, ప్లాస్టిక్ రహిత సమాజంపై విద్యార్థుల ప్రతిజ్ఞ**






**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఏ ఎస్ రావు నగర్ అరుల్ కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థ సెయింట్ థెరిస్సా హైస్కూల్‌లో శనివారం ముక్కోణపు వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. పాఠశాల యాజమాన్యం వినూత్నంగా ఆలోచించి.. 'వెలుగు నుండి జ్ఞానోదయం' అనే ప్రధాన ముఖ్యాంశంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం, మరియు ప్రపంచ సంగీత దినోత్సవాలను ఒకే వేదికపై సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) ఎన్. వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత: ఎస్ఐ వెంకన్న కార్యక్రమంలోభాగంగా మొదటగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో ముఖ్య అతిథి, పాఠశాల యాజమాన్యంతో కలిసి విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత భావి భారత పౌరులైన విద్యార్థులపైనే ఉందన్నారు. 'పచ్చగా ఆలోచించండి – పరిశుభ్రంగా జీవించండి' అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ తమ నిజజీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించడానికి మనం వేసే చిన్న చిన్న అడుగులే భవిష్యత్తులో దేశంలో పెద్ద మార్పుకు కారణమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం భూమిని, నీటిని, చెట్లను కాపాడుకుంటామని, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కట్టుబడి ఉంటామని విద్యార్థుల చేత ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు కన్నులపండువగా జరిగాయి. శరీరం, మనస్సు, ఆత్మల సామరస్యమే యోగా అనే సందేశాన్ని చాటుతూ విద్యార్థులు ఉదయాన్నే క్రమశిక్షణతో సామూహిక యోగాసనాలు ప్రదర్శించారు. పాఠశాల మైదానంలో విద్యార్థులు ఏకకాలంలో చేసిన సూర్య నమస్కారాలు, పద్మాసనం, వజ్రాసనంతో పాటు పలు రకాల ప్రాణాయామ ప్రక్రియలు అక్కడికి వచ్చిన ప్రేక్షకులను, తల్లిదండ్రులను ఎంతగానో మంత్రముగ్ధులను చేశాయి. నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని, ఒత్తిడి లేని ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. చివరిగా ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంగీతమే ప్రకృతి యొక్క స్వరం అనే శీర్షికతో విద్యార్థులు ఆలపించిన పర్యావరణ చైతన్య గీతాలు, దేశభక్తి సంకీర్తనలు, శాస్త్రీయ మరియు లలిత సంగీత విభాగాలు సభికులను అలరించాయి. సంగీతం కేవలం వినోద సాధనమే కాకుండా, అలసిపోయిన మనసుకు రీఛార్జ్‌లా పనిచేస్తుందని, ప్రకృతిలోని ప్రతి ధ్వనిలోనూ ఒక లయ, సంగీతం దాగి ఉన్నాయని




విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా చాటిచెప్పారు. అందరం కలిసికట్టుగా అడుగులు వేస్తేనే సమాజంలో మార్పు సాధ్యం' అనే ఉమ్మడి నినాదంతో ముగిసిన ఈ త్రివిధ ఉత్సవాలు విద్యార్థుల్లో సరికొత్త స్ఫూర్తిని, సామాజిక బాధ్యతను నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాగారం శ్రీరాం నగర్ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనుల ప్రారంభం లో ముప్పు శ్రీనివాస్ రెడ్డి.నాయకులు..





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ లో నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ కాలనీ వాసుల పిలుపు మేరకు కాలనీలోని రోడ్డు నంబర్-13లో రూ.17లక్షల 70 వేల వ్యయంతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్ , మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ , మాజీ కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి , హరి బాబు , సుమిత్ర సురేష్ , కందాడి శ్రీనివాస్ రెడ్డి ,భద్రు నాయక్ ,కాలనీ అధ్యక్షులు రాఘవేంద్ర రావు, ఆశిష్, శ్రీకాంత్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాలనీలో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులు మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

